ఆంధ్ర దేశానికి ధాన్యాగారమైన కృష్ణాడెల్టాలో బుడమేటి రిజర్వాయరు నిర్మాణం అవసరం

విజయవాడ, మే 8

బుడమేటి రిజర్వాయరు పథకం కృష్ణాజిల్లాకు ఎంత అత్యవసరమో వివరిస్తూ శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు యీ క్రింది ప్రకటన చేశారు.

ఆంధ్ర దేశానికి ధాన్యాగారం కృష్ణాడెల్టా. యీ డెల్టాలో 12 లక్షల మాగాణిభూమి సాగవుతోంది. తరుగు ప్రాంతాలుగావున్న మన రాష్ట్రంలోని మిగతా జిల్లాలకు ఈ డెల్టా ఆహారం సరుకూర్చుతోంది. కాబట్టి యీ డెల్టా రక్షణకు మన రాష్ట్ర ప్రణాళికలలో ప్రథమ స్థానం యివ్వడం చాల అవసరం. న్యాయం.

ఏటేటావచ్చే ముంపువల్ల అపారనష్టాలు

కృష్ణాజిల్లాలోని విజయవాడ, గన్నవరం, గుడివాడ, కైకిలూరు తాలూకాలలోని పంటపొలాలు ప్రతి సంవత్సరం వరద ప్రమాదానికి గురిఅవుతూ వుంటాయి. ఈ నష్టం యింతింతని చెప్పడానికి వీలులేదు. ప్రభుత్వ అంచనాల ప్రకారమే దాదాపు 50వేల ఎకరాల భూమి ప్రతి సంవత్సరం బుడమేటి వరదకు గురిఅవుతున్నట్లు ప్రకటనలు తెలియజేస్తున్నాయి. ప్రతి సంవత్సరం 70 లక్షల రూపాయల జాతీయదాయం నష్టపడుతోందని పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు వారే వ్రాశారు.

ఈ బుడమేటి సమస్య యీనాటిది కాదు దాదాపు 60 సంవత్సరాలకు పైగా ఈ జిల్లా రైతాంగం ఈ సమస్యపై ఆందోళన చేస్తూనే వున్నది. 1936లో మొదటి కాంగ్రెసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు యూఖూబ్ హుస్సేనుగారికి కృష్ణాజిల్లా రైతుసంఘ తరఫున వివరాలతో బుడమేటి సమస్యను గూర్చిన మెమొరాండం సమర్పించడం జరిగింది.

ప్రభుత్వం యీసమస్యానివారణకు అనేక స్కీములు వేసింది. కాలాంతరాలలోన - వద్దంటేవారు మనవాడు కాకపోవుటవలన - ఏ పథకం అమలు పరచబడనేలేదు. "బుడమేటి ముంపు చాల తీవ్ర సమస్య దీనిని ఏనాటికైనా మనం ఎదుర్కోక తప్పదు" అని ఒక ప్రముఖ యింజనీరు తన రిపోర్టులో ప్రభుత్వానికి 1948 లోనే తెలియపర్చాడు

ముంపు నివారణకు పథకాలు

బుడమేటి ముంపు నివారణకుగాను అనేక పథకాలు తయారు చేయబడినయి. 1948 లో కొన్ని నిర్ణయాలు చేయబడి, కేంద్ర ప్రభుత్వానికి పంపబడినాయి కూడా. నందిగామవద్ద 1కోటి 5 లక్షల రూపాయలఖర్చుతో బుడమేటికి ఒక రిజర్వాయరు నిర్మించాలని యీ పథకంలోని ముఖ్యాంశం. విజయవాడ నుంచి కొల్లేటిదాకా బుడమేటి వంపులు తొలగించడం, అక్కడక్కడా కట్టలు ఎత్తుచేసి బలపర్చడం వగైరా యీ పథకంలోని ఉపాంగాలు.

శ్రీ రంగారెడ్డిగారు పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులుగా ఉండగా యీ పథకాల గూర్చి పునర్విచారణలు జరిగినై. అంతకుముందే పంపించిన రిజర్వాయరుస్కీముకు కేంద్రప్రభుత్వ ఆమోదం రావడం అవస్యం కావచ్చునియు, జిల్లాలో రైతాంగాన్ని తక్షణమే ముంపు నివారణనుంచి కొంతవరకైనా రక్షించవలసిగా వుండే బుడమేటి డైవర్షన్ వెంటనే పరిశీలించాలని ఆర్డర్లు వేశారు. ఈ పనులలను 1953 జూలైనాటికే పూర్తి చేయబడినా ఆంధ్రరాష్ట్ర నిర్మాణావకాశం దృష్ట్యా ఆనాడు వాయిదా పడిపోయింది.

కేంద్ర ప్రభుత్వ ఆమోదం

జిల్లా రైతుసంఘం, రైతుసంఘాల ఆందోళన ఫలితంగా ఆంధ్ర ప్రభుత్వం యీ స్కీములన్నిటిని ఆమోదించవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బుడమేటి రిజర్వాయరు, డైవర్షను పథకాన్ని వరద నివారణ స్కీముల క్రింద నిర్మాణానికి ఆమోదం యిచ్చి పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు చర్చలకవల తేనిగోయింది. ఇది చాల సంతోషించతగ్గ విషయం.

డైవర్షను పథకానికి 11-4-56 న కేంద్ర శంఖుస్థాపన జరిగింది. పని సాగుతోంది. రెండు సంవత్సరాలలో దీని నిర్మాణం పూర్తి అవుతుందనే నమ్మకమున్నది. అయితే డైవర్షను నిర్మాణం బుడమేటి వరదను పూర్తిగా నివారించగలదా అనే ప్రశ్న వున్నది. బుడమేటి ప్రవాహం విపరీతస్థాయిలో 23 వేల క్యూసెక్కులు (కృష్ణాబారు వద్ద) వుంటుంది. డైవర్షను కాలువ 7500 క్యూసెక్కుల నీటిని మరల్చగలుగుతుంది. అయితే బుడమేటి మొత్తం ప్రవాహంలో మూడవ వంతును మాత్రమే యీ డైవర్షను కృష్ణాలోకి మళ్ళించగలదు. కృష్ణానదిలోను బుడమేటిలోను ఒకేప్రాయం ఉధృతమైన వరద సంభవించితే - 1955 లో జరిగింది. ఈ డైవర్షను కాలువయొక్క ఉపయోగం శూన్యం కావచ్చు. ఆసమస్యను ప్రస్తుతానికి వదలివేద్దాం.

నిర్మాణానికి వ్యతిరేకంగా కొత్త వాదనలు

కాబట్టి యింజనీర్ల అంచనా ప్రకారమే మొత్తం వరదలో మూడవవంతు మాత్రమే డైవర్షను కాలువ ద్వారా కృష్ణాలోకి మళ్ళించగలం. ఆ మేరకు మాత్రమే మన్నవరం, గుడివాడ, కైకిలూరు తాలూకాలను వరద నుంచి కాపాడడానికి యీ స్కీము ఉపయోగపడగలదు. కొల్లేటి నీటి మట్టం యీ డైవర్షను పథకం వలన 14 అంగుళాలు మాత్రమే తగ్గుతుందనే విషయం మనందృష్టిలో వుంచుకోవాలి. వాస్తవిక పరిస్థితులు యిలా వుండగా శ్రీ గంజేరెడ్డిగారు యీ డైవర్షను పథకంద్వారా బుడమేటి నీటిని 7వంతులలో 5 వంతులు కృష్ణాలోకి మళ్ళించవచ్చునని యియు, మిగతా 2వాళ్లవిషయం ఆలోచించుతామని యు చెప్పడం చాల ఆశ్చర్యంగా వున్నది. మూడవవంతు నీరు లభ్యం కావాలేగాని, యీ డైవర్షను అంతకు మించి పని చేయదని మాకు స్పష్టంగా తెలుసును.

రిజర్వాయరు నిర్మాణానికి వ్యతిరేకంగా క్రొత్తగా ఒక వాదాన్ని లేవదీశారు. యీ రిజర్వాయరు ద్వారా 8500 ఎకరాలుమాత్రమే సాగు కావలసియు, దీనికొరకు 1 కోటి 5 లక్షలలో 1 కోటి 30 లక్షల రూపాయలు ఖర్చుచేసి రిజర్వాయరు నిర్మించడం శుద్ధదండుగమారి యనియు, వడ్డీ గిట్టుబాటుకాని ఇర్రిగేషను పథకమనియు వాపోస్తున్నారు. యీ వాదన అర్థరహితం.

మురుగు నివారణ పథకాలకు ప్రథమ స్థానం

బుడమేటి సమస్య పూర్తిగా ముంపు సమస్య. వేలఎకరాల బంగారు పంటను రక్షించుకునే సమస్య. ఏ డెల్టాలోనైనా మురుగు నివారణకు ప్రథమస్థానం యివ్వడం యింజనీరింగు డిపార్టుమెంటు మొదటి కర్తవ్యం. బుడమేటి స్కీములను యీ దృష్టితో నీతయారుచేశారు. వరదనివారణ పథకాలుగానే అమలుపర్చవలసి వుంటుంది. గిట్టుబాటు అవుతుందా లేదా, ఎంత వడ్డీవస్తుంది? అనే విషయాలు వరదనివారణ స్కీములకవర్తించవు. వరదనివారణ స్కీములను ఆమోదించడంలో వడ్డీరేటు గిట్టుబాటును దృష్టిలో పెట్టుకోవడం ప్రపంచంలో ఏదేశంలోను, ఏ రాష్ట్రంలోను లేదు.

పోనీ వాదనకుగాను యీ రిజర్వాయరుక్రింద సాగుకాగల భూమిని కూడా అంచనావేస్తే ఎకరాకడ పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటు వారి లెఖ్ఖల ప్రకారమే 9 వేల ఎకరాలకు పైగా క్రొత్త సాగు, యీనాడు వెయివులక్రిందవున్న సాగు 8500 ఎకరాలు అని తేలింది. యీ ఆయకట్టుకు నీరు సక్రమంగా లేక పంటలు పండటం లేదు. ఈ 8500 ఎకరాలకు గ్యారంటీగా నీటిసప్లయి ఏర్పడుతుంది. కాబట్టి ఎంత తక్కువగా అంచనావేసినా 13 వేల ఎకరాల సాగు యీ రిజర్వాయరువలన అవకాశం వుంటుంది.

రిజర్వాయరువల్ల కలిగే సత్ఫలితాలు

ప్రాంతాల రైతులు ప్రతినీటి బొట్టును సద్వినియోగంచేసితీరుతారు. రిజర్వాయరులోని నీటిని పూర్తిగా వినియోగించి, సాధ్యమైనంత ఎక్కువ ప్రాంతాల్ని మాగాణిగా మార్చడానికి, ఆధిక పంటలను పండించడానికి రైతులు సహకరిస్తారు. దీనికి కృష్ణాడెల్టాయే ఉదాహరణ. కృష్ణ ఆనకట్టవలన మొదట 6 లక్షల ఎకరాలకు మాత్రమే నీరుసప్లయి అవుతుందని ఉద్దేశించబడింది. రైతుల సహకారంతో యీనాడుయీఆనకట్టక్రింద 12లక్షల ఎకరాలు సాగవుతోంది.

బుడమేటి రిజర్వాయరుకు కూడా అట్టిమహదవకాశంలేకపోలేదు. రిజర్వాయరు నిర్మాణం జరగాలేగాని, నీటిపారదలకు ఏటవాలు ప్రాంతాలు ఈ నీటిని సద్వినియోగం చేయగల విలువైన పొలాలూ ఉన్నై.

చివరమాట. యీ ప్రాంతాలలోని రైతులు రిజర్వాయరు నిర్మాణపు ఖర్చులకుగాను విరాళాలు యివ్వడానికి ముందుకురాలేదని కూడ బాధ్యతగల వ్యక్తులే అంటున్నారు. అభివృద్ధి పన్నులు ఎలాగైనా తప్పవు. ఈ పన్నుద్వారా ప్రభుత్వానికి చాల డబ్బువస్తుంది. కొంత ఖర్చు యిలా పూడ్చుకోవచ్చు. రిజర్వాయరు నిర్మాణానంతరం యీ ప్రాంతాల్లో చెరువుల అవసరంలేదు. ఈనాడు చెరువు గర్భాలుగావున్న 3 వేల ఎకరాల భూమినీ మార్కెట్టు ధరకు అమ్మడం ద్వారా ప్రభుత్వానికి ధనం చేకూరుతుంది. పై భాగంలో నివశిస్తున్న రైతాంగం కూడా విరాళాలు యివ్వడానికి యీ నాటికీ వ్యతిరేకత చూపలేదు. ప్రభుత్వం ప్రజలను ఆశ్రయించాలేగాని, ప్రజలు దాతలుగా ముందుకువచ్చి ప్రభుత్వానికి అన్ని విధాలతోడ్పడతారు. ఈ ప్రాంతాల ప్రజలు యిట్టి వాగ్దానాలు లోగడే చేసి వున్నారు.

రిజర్వాయరు నిర్మాణానికి తక్షణం పూనుకోవాలి

కృష్ణాజిల్లాలో వేలాది ఎకరాల భూమిని, లక్షల టన్నుల ఆహార పంటను, దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని రక్షించే ముఖ్య సమస్య ముంపునివారణసమస్య. బుడమేటికి రిజర్వాయరు నిర్మించడం ద్వారా మాత్రమే యీవరద నివారణ సమస్యను మనం పరిష్కరించ గలం గుతాం విచారణలు,పరిశీలనలు అన్నీ పూర్తి అయి ప్రభుత్వం చేతుల్లో వున్నవి. కేంద్రప్రభుత్వ ఆమోదం కూడా వున్నది. ఆంధ్ర ప్రభుత్వం వెంటనే యీ రిజర్వాయరు నిర్మాణానికి పూనుకోవడం మంచిది, యిది తక్షణ కర్తవ్యం.

మరొక విషయం కూడా మనం గమనించాలి. ఇట్టి వరద నివారణ స్కీములు మరికొన్ని కేంద్ర ప్రభుత్వానికి సూచించడం జరిగింది. ఆమోదించబడిన ఈ రిజర్వాయరు స్కీముకు వెనుకకు నెట్టడం జరిగితే, మిగతా స్కీముల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుమాన దృష్టితో చూడవచ్చు. చివరకు మన స్కీములు ఏవీ ఆమోదింప పడకుండా వుండే ప్రమాదం కూడా వున్నది. ఆంధ్ర ప్రభుత్వం వెంటనే యీ రిజర్వాయరు నిర్మాణానికి పూనుకోవడం మంచిది, యిది తక్షణ కర్తవ్యం.

బుడమేటి రిజర్వాయరు నిర్మాణానికి వెంటనే ప్రభుత్వం పూనుకొనేటట్టు చేసి డెల్టాను ముంపునుంచి కాపాడుకొనుటకు రైతాంగం ముందుకు రావాలి.



ఆంజనేయస్వామి దేవాలయం - రాజమండ్రి

రసాయన శాస్త్రం

[ఆరంభదశ]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

మానవుణ్ణి జంతు స్థితినుంచి ఒకమెట్టు ముందుకు తెచ్చినవి పనిముట్లు. రాతితోనూ, కర్రతోనూ చేసిన పనిముట్లు. ఇవి మొదట్లో ఆయుధాలు మాత్రమే. కాని రానురాను వీటిలో కొన్ని ఆయుధాలుగానూ, మరికొన్ని ఉపకరణాలుగానూ విభజన పొందాయి. అంతేగాక రాయి, కర్ర, తోరాట్, ఎముక, దంతము, కొమ్ముకూడా పనిముట్లు తయారికి పనికి వచ్చాయి. ఈ పనిముట్లు తయారీలో ఒక్కొక్క అభివృద్ధి సాధించటానికి మనిషి కొన్ని వేల ఏళ్ళు తీసుకున్నాడు. దీనికి కారణం మనిషి జ్ఞానం మీదనూ ఎక్కువగా అనుభవం మీద ఆధారపడటమే.

రాతియుగపు సమాజంలో పెద్ద పరిణామాన్ని తెచ్చిపెట్టినవి లోహాలు. భూమిలో దొరికే ముడిలోహం నుంచి లోహాన్ని వేరుచేసే పాటి జ్ఞానాన్ని మనిషి సంపాదించాడు. కంచు అనే మిశ్రలోహం మానవుడికి రకరకాల ఉపయోగపడ సాగింది. బాణాలకూ, శూలాలకూ, ములుకులూ, గొడ్డళ్ళూ, కత్తులూ మొదలైన వాటికి రాయికన్న కంచు ఎన్నో రెట్లు ప్రశస్తమైనది. కంచుతోబాటే మనిషి రాగీ, బంగారమూ తయారు చెయ్యటం నేర్చాడు. ఈ మూడు లోహాలూ పరికరాలు చెయ్యటానికీ, పాత్రలు చెయ్యటానికీ, ఆభరణాలు చెయ్యటానికీ,డబ్బుగానూ కూడా పనికి వచ్చాయి. ఈ డబ్బు వ్యాపార విస్తరణకు పనికివచ్చింది. ఆదిమ సంఘాల మధ్య వ్యాపారం స్నేహసంబంధాలు పెంపొందించటానికి తోడ్పడింది. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ లోహాలతో మారణాస్త్రాలు తయారు చేసి ఇతర సంఘాలను జయించాలని ఆ కాలపు యోధుల్లో నాయకులూ, నాణాలు తయారుచేసి వ్యాపారం ద్వారా స్నేహ సంబంధాలు పెంచుకోవాలని ఆనాటి శాంతికాముకులూ ఘర్షణపడి వుండవచ్చు.

ఏమైనా మనకు ముఖ్యమైనది ఆ కాలపు మానవులకుల రసాయన శాస్త్రజ్ఞానం. కొద్దిమంది కొన్ని రసాయన ప్రక్రియలు కనిపెట్టటంచేతనే రాగి, ఇత్తడి, తగరమూ, కంచు, బంగారమూ, వెండి, జింకూ, మరి కొన్ని వేల ఏళ్లు గడిచాక ఇనుమూ, తంచూసి ఈనాడు మనం నవ్వవచ్చు. కాని దీని ఆధారంతో ఆనాటి రసాయనవేత్తలు ఎన్నో ప్రయోగాలు చేశారు. ఫలితాలు కలగకపోతే ప్రక్రియలు మార్చారు. ఇటువంటి ప్రయోగాల ఫలితంగా బంగారమైతే లభించలేదుగాని, బంగారంకంటెఎన్నో రెట్లు విలువైన రసాయన విజ్ఞానం మానవుడి హస్తగతమయింది. వారి ప్రయోగాలే ఆధునిక రసాయన శాస్త్రానికి పునాదిగా ఉపకరించాయి.

మధ్యయుగంనాటి రసాయన వేత్తలు తాము చేసిన ప్రయోగాల నుంచి ఎక్కువ విజ్ఞానం సంపాదించకపోవటానికి చాలా కారణాలున్నాయి.

(మిగతా 6 వ పేజీలో)

వుక్కూ, ఇతర లోహాలూ, మిశ్రలోహాలూ వచ్చాయి.

అయితే ఈ లోహాలలో ఏవి మూలపదార్థాలో, ఏవి మిశ్రలోహాలో, అసలు సృష్టిలో మూలపదార్థాలంటే ఏమిటో, వాటిని నిర్వచించటం ఎట్లాగో ఆధునిక యుగంలోనే మనిషి తెలుసుకున్నాడు.

ఆదికాలపు తాత్వికులు పంచభూతాలే వస్తుజాలాని కంతకూ పునాదిరాళ్ళని నమ్మారు. పృథివ్యాపస్తేజోవాయురాకాశాలు-భూమీ, నీరూ, నిప్పూ గాలీ, ఆకాశమూ సృష్టికి మూలపదార్థాలన్నారు. ఈ దేశంలోని మన తాత్వికులు చెప్పినట్లే క్రీస్తుకు వాలుగు శతాబ్దాలకు పూర్వం పుట్టిన అరిస్టాటిల్ అనే గ్రీకు తత్వవేత్తకూడా భూమీ, నీరూ, నిప్పూ, వాయువూ అన్న నాలుగూ మూలపదార్థాలనీ, నేడ్డి, చలీ, తడీ, పొడీ అనేవి నాలుగూ స్థితులనీ నిర్వచించాడు. గ్రీక్ భాషలో రచించిన రసాయన శాస్త్రగ్రంథాలు వెయ్యి సంవత్సరాల అనంతరం తర్జుమా అయి అరేబియాకు చేరాయి.

మానవుడి అవసరాలేగాక, దురాశ కూడా శాస్త్రజ్ఞానాన్ని అభివృద్ధిపరచటం ప్రతియుగంలోను మనం గమనించవచ్చు. మనం లోగడ అనుకున్నట్టు శాస్త్ర విజ్ఞానం సోమలిస్టు తత్వంతో కూడుకున్నదైనప్పటికీ, అది దోపిడీవర్గాల చేతిలో కూడా కొంత అభివృద్ధి చెందింది. మనం ఆక్షేపించవలసిందల్లా అది పాక్షికమైన, పరిమితమైన అభివృద్ధి అనే. వుదాహరణకు, సామ్రాజ్యవాదులు తెచ్చిపెట్టిన రెండు ప్రపంచ యుద్ధాల ఫలితంగానూ బోలెడంత శాస్త్రజ్ఞానం అనతరించింది పరమాణువును భేదించి అందులోని శక్తిని విడుదలచేసే జ్ఞానం యుద్ధోన్మాదులకు కూడా అవసరమే. ఆ శక్తిని శాంతియుతంగా వినియోగ పర్చాలన్నా, అణ్వస్త్రాలను నిషేధించాలన్నా మనకు దురాశాపరులు కలిసిరారు.

రసాయన శాస్త్రజ్ఞానం అభివృద్ధిలోకి రావటానికి కూడా దురాశాపరులు తోడ్పడటం జరిగింది.ఇనుమూ, సీసం మొదలైన "క్షుద్ర" లోహాలను బంగారంగా మార్చటానికి ఎందరో "రసాయన వేత్తలు" ఎన్నో రకాలుగా కృషి చేశారు. ఏ కృషి సాగించటానికైనా కొన్ని సిద్ధాంతాలుండాలి. లేకపోతే అయోమయమైన ప్రయోగాలు జేయటం జరుగుతుంది. కాని అప్పటివారికి తెలిసినదల్లా పంచభూతాల సిద్ధాంతమే. భూమి నిప్పుగా మారితే గంధకం ఏర్పడుతుందనీ, నీరు వాయువుగా మారితే పాదరసం అవుతుందనీ, ఈ రెండూ సరిఅయినపాళ్ళలో సంయోగం పొందితే బంగారం వస్తుందనీ ఒక సిద్ధాంతం! ఈ సిద్ధాం

'జాగీతె-రహో'లో సుమిత్ర

సమితికి సమర్పించిన భూమి అసలు వారిది కానేకాదనీ, అది ప్రభుత్వ భూమి అనిన్నీ". మళ్ళీ మా నోళ్లు అలా కొంతసేపు తెరుచుకొని వుండిపోయినై.

భూమయ్య భూదానం

ఆనాటి దినపత్రిక ఐదవ పేజీ బాల్య కాలంలో చూసి మా నోళ్ళు అలా తెరుచుకుని ఉండిపోయినై. ఏమీ అంటే, దాంట్లో భూమయ్య మందస్మిత వదనారవిందంతో ఆజైత్రయాత్రకు బయలుదేరాడు. దానికింద "భూదాన యజ్ఞానికి ఐదు వందల ఎకరాలు దానముచేసిన త్యాగోపజీవి" అని అచ్చులో వ్రాసి ఉంది. దానికిందే కొంచం చిన్న అక్షరాలలో ఏమేమో భూమయ్య చేసిన భూదానంగురించే వ్రాసి వుంది. కాని మాకు అదంతా చదివే ఓపిక లేకపోయింది. కారణం: మా ఊరికి అంత అనన్య గౌరవం (మా ఊరి పేరు అనన్య ప్రచారంగల పత్రికలలో ఇంతక్రితం ఎప్పుడూ పడలేదు లెండి) ఇంతపూర్వం ఎప్పుడూ కలిగియుండలేదు. ఆ మహానందంతో మేము ఉక్కిరిబిక్కిరి ఐపోయాం.

భూమయ్య మా ప్రాంతం మొత్తం మీద పెద్ద భూస్వాములలో రెండవవాడు భూసంపదమట్టి. ఇంకా చరాస్తిలో భూమయ్యదే పైచేయి. ఇంతక్రితం మా ఊరు చుట్టుపట్ల ఇరవై మైళ్ళ గ్రామాలవరకు భూములన్నీ, ఏ కొంచెమో విడిచి, మా భూమయ్యవే. ఐతే పాడుబడ్డ రక్షిత కౌలాన్ల శాసనం వచ్చేస్తోందని భూమయ్య పసిపట్టగానే ఏకీదమ్మున స్వంత వ్యవసాయానికి ఎక్కువైన భూములన్నీ అమ్మేశాడు. కౌలాన్లనందరినీ పాలేర్లుగా మార్చేసి స్వంత వ్యవసాయం ట్రాక్టర్లతో, ఇంజన్లతో మొదలెట్టాడు.

ఆయన భూములుచేస్తూ కృతజ్ఞతలేని ఎడేకారి సజ్జంతా ఆయనమీద తిరగబడి నానా విధాల ఆయనను అల్లరిపెట్టారు. ఐతేఏం ఆయన కుమారరత్నం ఒకేసారి పన్నెండుగురిని గడ్డివాములో వేసి సజీవ దహనం చేయడంతో, మొత్తం రాలుగాయలందరూ పుట్టలూ గుట్టలూ పట్టుకుని పరారైనారు. ఇది ఏడేండ్ల క్రిందటి సంగతి. తర్వాత ఆ కుమారత్నాన్ని చిత్రవధ చేశారనుకోండి. ఐతే ఏం. ఇంత రోజులు మారినా భూమయ్య పేరు చెబితే బంగారంలాంటి భూమైనా పండదంటే చాలు భూమయ్య గూర్చి మీకు కొంత అర్థమై వుండవచ్చు. అలా ఒక్క మడి భూమైనా ఎందరో ప్రాణాలను బలిపెట్టిన భూమయ్య భూదాన యజ్ఞానికి ఐదు వందల ఎకరాలు సమిధలుగా చేసాడంటే మా కందరికీ ఆశ్చర్య కలిగించిన మాట వాస్తవమే ఐనా, నాకుమాత్రం తర్వాత ప్రాణం చివుక్కుమన్నది నుమండీ! చెప్పొద్దూ. వెంటనే కెళ్ళి "ఏమిటయ్యా! భూమయ్యా! నీకు పిచ్చా! చాదస్తమా? ఇదేం జులాయి తనమయ్యా?' అంటూ కొంచెంఘాటుగానే అన్నాను. కాని ఆయన మాత్రం చిరునవ్వుతో నొక్కన్న పిలిచి నాలుగు బత్తాయిపండ్లు నా చేతిలో పెట్టించి పంపించాడు.

ఆ రోజు మా ఊరిలో గొప్ప సభ. పట్నం నుంచి ఎవరెవరో వచ్చారు. మా ఊరు మహా వెలిగి పోతుంది. భూమయ్యనుకుర్చిమీద కూర్చోపెట్టి, పూలదండలువేసి, ఏమేమో ఆయనను పొగుడుతూ మాట్లాడారు. చివరకి భూమయ్య కూడా లేచి తన ఎప్పటి చిరునవ్వుతో "నాదేముంది అంతాభగవదిచ్ఛ. ఇదోత్యాగమా..." అంటూ ఇంకా ఏమేమో మాట్లాడాడు. దానపత్రం పట్నంనుంచి వచ్చిన ఎవ్వరికో భూమయ్య సమర్పించడం, అందరూ రెండుచేతులూ కొట్టుకోవడంతో సభ సమాప్తినిచ్చింది.

వారంరోజుల తరువాత మాఊరి పత్రికలో మా ఊరిపేరు ఎక్కింది. "భూమయ్యగారు భూదానయజ్ఞ సమితికి సమర్పించిన భూమి అసలు వారిది కానేకాదనీ, అది ప్రభుత్వ భూమి అనిన్నీ". మళ్ళీ మా నోళ్లు అలా కొంతసేపు తెరుచుకొని వుండిపోయినై.

దేవప్రియ

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు

అతిమూత్ర వ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా 'చక్కెర పోవుట' అతిమూత్రవ్యాధి అంటారు. (DIABETES) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడిన వారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా వశం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలంమాత్రం చక్కెర తాత్కాలికంగా నిలచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం,ఆకలి, తరచుగాచక్కెరతోమూత్రం బయలు వెడలుటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర, యితర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ అధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేలకు వేలమంది మృత్యుముఖంనుండి బైటపడ్డారు.దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజు నుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధిక మూత్రంగూడ నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరములేదు ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికివ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్ళలబుడ్డి ఖరీదు రు. 6-12-0 ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

Venus Research Labortory
(V. R.) P. B. No 587 Calcutta-1

హైవేసు డిపార్టుమెంటు చిట్ టెండరు నోటీసు

ది 29-5-1956 తేదీ మంగళవారము సాయంకాలము 4 గంటల వరకు కాకినాడ హైవేసు సూపరింటెండింగు యింజనీయరు వారిచే మాచేడుమిల్లి నుండి చింతూరు మై % - 33/4 వరకూ తూర్పుగోదావరిజిల్లాలో రోడ్డు క్రింద మాపించిన రీచ్చీలప్రకారము రోడ్డువేయుటకు సిలువేసిన టెండర్లు తీసుకోబడును.

టెండరు ఫారములు ది 11-5-56 నుండి 28-5-56 వరకూ ఆఫీసు పనిచేయుకాలమున ఒక్కొక్క రీచ్చికి రూ 10-2-6 సేల్సు టాక్సుతోసహా (యీ సొమ్ము వాపసు యివ్వబడదు) రాజమండ్రి డివిజనల్ యింజనీయరు వారి పేరన III other remittances కట్టి చలానాతో దరఖాస్తు చేసిన వారికి యివ్వబడును. అరవ అయిటముకు కృష్ణా డివిజనల్ యింజనీర్సు పేరన కట్టవలెను.

టెండర్లు ఆరోజునే సాయంకాలము గం. 4-15 నిమిషములకు తెరవబడును.

ఒక్కొక్క రీచ్చీపని పూర్తిచేయుకాలము 12 నెలలు.

	పని పేరు.	ప్రథమ ధరావత్తు సొమ్ము.
1	మాచేడుమిల్లి - చింతూరు రోడ్డు మై % - 6/2 వరకు చేయుటకు	రూ. 3500
2	,, ,, మై 6/2 - 3/2	రూ. 3800
3	,, ,, మై 13/2 - 16/0	రూ. 1350
4	,, ,, మై 16/0 - 22/2	రూ. 15000
5	,, ,, మై 22/2 - 33/4	రూ. 3800
6	అవనిగడ్డ - కోడూరు రోడ్డు మై % - 8/0 అభివృద్ధిచేయుట	రూ. 6610

హా॥ రా॥ శాయోజిరావు,
సూపరింటెండింగు ఇంజనీయరు, హైవేసు, ప్రథమ సర్కిలు-కాకినాడ.

Мы изучали русский язык без учителя

We Studied Russian without a teacher

YES, Russian is as easy as that if you study with Mme. Potapova's two volumes. Mme. Potapova's books simplify the language and enable you to master it with ease.



Also available:
English-Russian Dictionary (20,600 words) Rs. 3
Urdu-Russian Dictionary. Rs. 5/10
Hindi-Russian Dictionary (35,000 words) Rs. 5/10
English-Russian Dictionary (30,000 words) Rs. 9/5
Russian-English English-Russian Dictionary (17,000 words) Rs. 1/14
English-Russian Phrase book As. 15
Postage Extra.

Price: Part I: Rs. 2 Part II: Rs. 2/12

Available with:

STALL NOS. 350 & 351
Godavary Pushkaram Exhibition : Rajahmundry.
Visalaandhra Publishing House, Vijayawada - 2.
People's Book House, Hyderabad (Dn.)

V/O MEZDUNARODNAYA KNIGA, Moscow 200, U.S.S.R.